News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :8 | ఖమ్మం | ఆదివారం ఫిబ్రవరి 22, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# పనితీరుతోనే పదవులు




- పార్టీలో సీట్ల కోసం ఏ కోటాలూ ఉండవు
- కాంగ్రెస్ మెజార్టీ 2 నుంచి 12 శాతానికి పెంచాం
- అసెంబ్లీ ఎన్నికల్లో ఆధిక్యత 2% ఓట్లే
- మున్సిపల్ ఎన్నికల్లో 12 శాతానికి పెరిగింది
- పార్టీపై ప్రజల్లో పెరిగిన నమ్మకం, విశ్వాసమే కారణం: సీఎం రేవంత్‌రెడ్డి

డీసీసీ అధ్యక్షులం అయ్యాం కదా అని జిల్లాలకు అధిపతులమయ్యామని ఎవరైనా భావిస్తే... మొట్టమొదటి తప్పిదం అదే అవుతుంది. పార్టీలో అన్నిరకాల నాయకులు ఉంటారు. భిన్నాభిప్రాయాలు ఉంటాయి. మహాత్మా గాంధీ కాలంలోనూ ఆయన ఆలోచనకు భిన్నంగా అభిప్రాయాలు చెప్పినవారున్నారు. జాతీయ నాయకత్వం ఆలోచనలకు భిన్నంగా అభిప్రాయాలు చెప్పే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ఉంది. దాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిగా తీసుకోవాలే గానీ, మనల్ని వ్యతిరేకిస్తున్నారని, మనల్ని కాదంటున్న వారిని అణిచివేయాలని అనుకోకూడదు. అలా చేస్తే పార్టీకి కీడు చేసినట్లు అవుతుంది.

సీఎం రేవంత్‌రెడ్డి

- మిగతా2లో





# కామారెడ్డిలో హైటెన్షన్



## షబ్బీర్అలీ VS ఎమ్మెల్యే కాటిపల్లి

## వెంకట రమణారెడ్డి హౌస్ అరెస్ట్

- కాంగ్రెస్ నేత మహేందర్‌రెడ్డి కారు ధ్వంసం
- తోపులాటలో పోలీసులకు గాయాలు
- భూ కబ్జాలపై కాంగ్రెస్, బీజేపీ ఆరోపణలు
- బహిరంగ చర్చకు ఇరుపార్టీల సవాళ్లు, ప్రతి సవాళ్లు

కామారెడ్డిలో హైటెన్షన్ నెలకొంది. డిగ్రీ కాలేజీ ఆస్తుల విషయమై సవాళ్లు, ప్రతి సవాళ్లు ఉద్రిక్తతకు దారి తీశాయి. కాలేజీ ఆస్తుల విషయమై తాను ఉదయం చర్చకు వస్తానని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ప్రకటించారు. సా క్ష్యాలతో రావాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఇదే క్రమంలో కొన్ని పత్రాల తోకాంగ్రెస్ నాయకులు జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్కాలే

- మిగతా2లో

### కరప్షన్ కింగ్ వెంకటరమణారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఈ నెల 16న మీడియాతో మాట్లాడుతూ.. "ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు ఓ ప్రైవేట్ పాఠశాల, కళాశాలకు అమ్ముకున్నది ఎవరు?.. రూ.6 కోట్లకు అరోరా కాలేజీకి అమ్ముకున్నది బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కాదా? గతంలో నేనే మున్సిపల్ కౌన్సిలర్ అవకాశం ఇస్తే ఆయన ఓడిపోయారు. జడ్పీటీసీగా అవకాశం ఇస్తే గెలిచారు. వెంకటరమణారెడ్డిని జిల్లా పరిషత్ చైర్మన్ గా చేసినప్పుడు నాకు జన్మనిచ్చింది నా తండ్రి అయితే రాజకీయంగా జన్మనిచ్చింది సబ్బీరన్న అన్నడు. 2015 ఎమ్మెల్సీ ఎన్నికల్లో నా చేతుల మీదుగా బీఫామ్ ఇస్తే చివరి నిమిషంలో టికెట్ అమ్ముకుని విత్ డ్రా చేసుకుని పారిపోయిండు" అని ఆరోపించారు.



## ఐదేళ్లలో చొరబాటుదారులనూ

# తరిమేస్తాం

గువాహటి: రాబోయే ఐదేళ్లలో చొరబాటుదారుల్ని ఓటరు జాబితాల నుంచే మాత్రమే కాదు దేశం నుంచీ తరిమేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం వ్యాఖ్యానించారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పదో అస్సాం బెటాలియన్ కొత్త క్యాంపస్ శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. "నక్సలిజం నుంచి విముక్తి

- మిగతా2లో

## రాజ్యాంగాన్ని సీఎం ఖూనీ చేస్తుంటే డీజీపీ మౌనమేల?



- ప్రతిఒక్కట్జీ డైరీలో రాస్తున్నాం.. ఎవరినీ వదిలిపెట్టబోం
- మాజీ మంత్రి హరీశ్‌రావు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి డీజీపీ శివధర్‌రెడ్డి ఖాకీ బుక్కు చుట్టంలా మారిందని మాజీ మంత్రి, భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. సంగారెడ్డి జిల్లా కందిలోని కేంద్ర కారాగారంలో రిమాండులో ఉన్న మెదక్ జిల్లాకు చెందిన 13 మంది భారాస కార్యకర్తలను శనివారం ఆయన

- మిగతా2లో

# 5 లక్షల ఇళ్లు మంజూరు చేయండి



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26)లో రాష్ట్రానికి కనీసం 3 లక్షలు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో 2 లక్షలు కలిపి మొత్తం 5 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్‌కు వచ్చిన ఆయనతో పొంగులేటి సమావేశమయ్యారు. అనంతరం రాష్ట్రానికి కేటాయించాల్సిన ఇళ్లపై వినతిపత్రం

- మిగతా2లో

## ఖనిజ రంగంలో సహకారానికి

# భారత్-బ్రెజిల్ ఒప్పందం

## మోదీ, లులా చర్చలు



దిల్లీ: రానున్న ఐదేళ్ల కాలంలో వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 3,000 కోట్ల డాలర్ల స్థాయికి తీసుకెళ్లాలని భారత్-బ్రెజిల్ నిర్ణయించాయి. ప్రధాని మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు లులా డసిల్వాల మధ్య శనివారం జరిగిన చర్చల పర్యవసానంగా

- మిగతా2లో

# ప్రపంచంపై మళ్లీ పిడుగు

- సుంకాలను 15శాతానికి పెంచుతానన్న ట్రంప్
- కోర్టు తీర్పును అధ్యయనం చేశాకే నిర్ణయానికి వచ్చామని వెల్లడి
- భారత్‌కూ ఇవే వర్తిస్తాయని స్పష్టీకరణ
- ఆ దేశమే సుంకాలను చెల్లిస్తుందని, తమపై ఉండబోవని స్పష్టీకరణ
- మోదీ గొప్పవారని ప్రశంస




**వాళ్లు మూర్ఖులు**
'సుప్రీం కోర్టు జడ్జీలు మూర్ఖులు.. పెంపుడు శునకాల్లాంటివారు. దేశానికి ఏది మంచో అది చేయలేని అసమర్థులు' ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

న్యూయార్క్, వాషింగ్టన్: సుంకాల విషయంలో సుప్రీం కోర్టు షాకిచ్చినా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెనక్కి తగ్గడం లేదు. ప్రపంచ దేశాలపై శుక్రవారం 10 శాతం సుంకాలను విధించిన ఆయన.. వాటిని 15 శాతానికి పెంచుతానని శనివారం ప్రకటించారు. భారత్‌కూ 15 శాతమే వర్తిస్తాయని స్పష్టం చేశారు. వాస్తవానికి సుప్రీం తీర్పు తర్వాత తనకున్న అధికారాలతో అన్ని

- మిగతా2లో

## దేశ రాజధానికి

# ఉగ్ర ముప్పు

## నిఘా వర్గాల హెచ్చరికలు




దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో ఉగ్ర దాడులు జరిగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఉగ్ర సంస్థ లష్కరే తయ్యిబా దిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్‌లోని వివిధ ప్రాంతాలే లక్ష్యంగా దాడులకు కుట్ర పన్నినట్లు వెల్లడించాయి. ఇందుకు భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను వినియోగించే అవకాశముందన్నాయి. దీంతో అప్రమత్తమైన భద్రతా సంస్థలు దిల్లీలో హైఅలర్ట్ ప్రకటించాయి. దేవాలయాలు, రద్దీగా ఉండే ప్రదేశాల్లో అదనపు సిబ్బందిని మోహరించాయి. బాంబ్ స్క్వాడ్ బృందాలు రంగంలోకి దిగాయి.

- మిగతా2లో

## బియ్యం ఎగుమతులకు

# ప్రోత్సాహం



: అంతర్జాతీయ మార్కెట్లోకి బియ్యం ఎగుమతులను ప్రోత్సహిస్తామని, త్వరలో వివిధ దేశాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలను ఆహ్వానిస్తామన్నారు. ధాన్యం కొనుగోళ్లు, విక్రయాల్లో సవాళ్లను అధిగమించాలని, మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా మెరుగైన

- మిగతా2లో

# పనితీరుతోనే పదవులు

"డీసీసీ అధ్యక్షుల ప్రతి చర్యనూ మేం గమనిస్తున్నా ప్రతిరోజు మార్కులు వేయం. మనం ఎంత బాగా చదువుకున్నా ఏడాదికి ఒకసారే పరీక్షలు పెడతారు. పదవి వచ్చింది కదా.. ఏం చేసినా ఎవరు చూస్తారులే...ఎన్నికల ముందు ఎవరో ఒకరిని పట్టుకుంటే ఏదో ఒక కోటాలో సీటు వస్తుందని కొందరు అనుకుంటున్నారు. ఇక ఏ కోటాలూ ఉండవు. పార్టీలో మెరిట్ కోటా మాత్రమే ఉంటుంది. పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని దుర్వినియోగం చేసుకుంటే మిమ్మల్ని ఆ దేవుడు కూడా బాగుచేయలేడు. సద్వినియోగం చేసుకుంటే సీఎం స్థాయికైనా ఎదగడానికి ఈ పదవి మీకు ఉపయోగపడుతుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. శనివారం వికారాబాద్‌లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షులకు ఏర్పాటు చేసిన పదిరోజుల శిక్షణ శిబిరం ప్రారంభ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకం, విశ్వాసం వల్లనే తెలంగాణ కాంగ్రెస్‌కు ఎన్నికల్లో ఓట్ల ఆధిక్యత పెరిగిందని అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో భారాస కంటే కాంగ్రెస్‌కు అదనంగా వచ్చిన మెజార్టీ 2 శాతం ఓట్లే అయినా ఆ తర్వాత 4 నెలలకే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 4 శాతానికి, తాజా మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 12 శాతానికి పెరిగిందని ఆయన వివరించారు. ఇందుకు ప్రజల ఆదరణతో పాటు కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ కారణమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే డీసీసీ అధ్యక్షులకు ద
గౌరవం పెరుగుతుందని, పైరవీలు చేస్తారనే ముద్ర పడితే అందరికీ లోకువవుతారని.. ఛీత్కారాలు వస్తాయని సీఎం అన్నారు. "నేను జడ్పీటీసీ సభ్యుని స్థాయి నుంచి సీఎం స్థాయికి చేరా. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు అప్పటి సీఎం వై.ఎస్.ను నేను ఎప్పుడు కలిసినా 'వాట్ హీరో' అని నన్ను గౌరవంగా పలకరించేవారు. ఏపీలో కాంగ్రెస్ నేతలు పడుతున్న ఇబ్బందులు చూడాలి. వారితో పోలిస్తే తెలంగాణలో పార్టీ నేతలు ఎంత సౌకర్యంగా ఉన్నారో గుర్తించాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్టీని అభివృద్ధి చేసుకోవాలి. రెండు రాష్ట్రాలు కలసి అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలవాలి.

**ఈ దేశం ఆత్మనే కాంగ్రెస్**

ఈ దేశం ఆత్మనే కాంగ్రెస్ పార్టీ. దేశాన్ని, కాంగ్రెస్‌ను విడదీసి చూడలేం. ఈ ఆత్మను దెబ్బతీయాలని భాజపా వంటివి కుట్ర చేస్తున్నాయి. పార్లమెంటులో రాహుల్‌గాంధీని మాట్లాడనివ్వడం లేదు. గాంధీ కుటుంబాన్ని అవినీతి ఆరోపణలతో అవమానించేలా మాట్లాడేందుకు భాజపా ప్రయత్నిస్తోంది. దేశం కోసం ప్రాణాలిచ్చిన గాంధీ కుటుంబానికి ఈరోజు సొంత ఇల్లు కూడా లేదు. వారికి డబ్బులు ఒక లెక్కనా? నిజంగా గాంధీ కుటుంబానికి డబ్బులు కావాలంటే కాంగ్రెస్ కార్యకర్తలు పోగుచేస్తే రూ.పదివేల కోట్లు జమ అవుతాయి. నిజంగా ఆ కుటుంబానికి ఆర్థిక అవసరాలు ఉన్నాయంటే... తెలంగాణ నుంచి మనమందరం తలా ఒక చేయి వేస్తే రూ.వెయ్యి కోట్లు పోగేసి ఇవ్వగలిగిన శక్తి ఈరోజు కాంగ్రెస్‌పార్టీకి ఉంది. గాంధీ కుటుంబాన్ని అవమానపరచాలని రాజకీయంగా అడ్డుతొలగించాలని చూస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 63 శాతం బీసీలను ఎన్నుకున్నామంటే కాంగ్రెస్ వల్లనే సాధ్యమైంది.

**డిజిటల్ సభ్యత్వాలతో...**

గతంలో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేసే ముందు సభ్యత్వాలను నమోదు చేయమంటే గ్రామంలో ఒక నాయకుడు తనకు తెలిసినవారి, కావాల్సిన వారి పేర్లను రాసి ఇచ్చేవారు. అలా కాదని డిజిటల్ సభ్యత్వాల కోసం యాప్ రూపొందించి
42 లక్షల మంది సభ్యత్వాలను నమోదు చేశాం. ఏఐసీసీ నేతలకు అనుమానం వచ్చి ర్యాండమ్‌గా కొన్ని వేల నంబర్లకు ఫోన్ చేసి తనిఖీ చేస్తే వందశాతం వాస్తవమేనని తేలింది. అత్యధిక సభ్యత్వాలు చేసిన వారిని గాంధీభవన్‌కు పిలిపించి రాహుల్‌గాంధీతో సన్మానం చేయించాం.

# దేశ రాజధానికి ఉగ్ర ముప్పు

ఈ నెల 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే సమాచారమివ్వాలని పోలీసులు స్థానికులను కోరారు. గతేడాది ఎర్రకోట వద్ద జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో.. నిఘా వర్గాల హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు

# బియ్యం ఎగుమతులకు ప్రోత్సాహం

- మొదటి పేజీ తరువాయి

ధర పొందాలన్నారు. ధాన్యం దిగుబడులు, కొనుగోళ్లు, ఎగుమతుల అంశాలపై శనివారం మంత్రి సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పౌర సరఫరాలశాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఆచార్య జయశంకర్ విశ్వవిద్యాలయ వీసీ జానయ్య, పలువురు శాస్త్రవేత్తలు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "కేంద్రం నిర్దేశించిన 50 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని రాష్ట్రం అధిగమించి 72 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. దీనికోసం రూ.25 వేల కోట్లను వెచ్చించింది. ఈ ధాన్యాన్ని విక్రయించేందుకు మార్గాలు అన్వేషించాలి. మార్కెట్‌లో బియ్యానికి ఉన్న డిమాండ్‌ను బట్టి ఆయా రకాల పంటలను ప్రోత్సహించాలి. దీనికోసం ముసాయిదా రూపకల్పన చేయాలి" అని ఆయన సూచించారు.

# ప్రపంచంపై మళ్లీ పిడుగు

-మొదటిపేజీ తరువాయి

దేశాలపై 10 శాతం సుంకాలను విధిస్తున్నట్లు శుక్రవారం ఆయన అధికారికంగా ప్రకటించి.. ఉత్తర్వులపై సంతకం చేశారు. ఈ నెల 24వ తేదీ నుంచి అవి అమల్లోకి వస్తాయని వెల్లడించారు. ఒక రోజు తిరిగేసరికల్లా 10 శాతం కాదు.. 15 శాతం విధిస్తామని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ ద్వారా ఆయన ప్రకటించారు. 'చట్టానికి నిలిచే విధంగానే 10 శాతం నుంచి 15 శాతానికి సుంకాలను పెంచుతాం. అమెరికాకు వ్యతిరేకంగా హాస్యాస్పదంగా, పేలవంగా రాసిన అసాధారణ కోర్టు తీర్పును సమగ్రంగా, వివరంగా పూర్తిగా సమీక్షించాకే సుంకాల పెంపుపై నిర్ణయానికి వచ్చాం' అని ట్రంప్ ప్రకటించారు. 'అమెరికా అధ్యక్షుడు చెప్పాలనుకున్న విషయాన్ని చెప్పడానికి అవకాశమివ్వండి. ప్రపంచ దేశాలపై విధించిన 10 శాతం సుంకాలను 15 శాతానికి పెంచుతాం. ప్రతీకార సుంకాల్లేకుండా ఎన్నో దశాబ్దాలుగా అమెరికాను దోచుకుంటున్న ఆయా దేశాలు ఇందులో ఉన్నాయి. చట్టానికి నిలిచేలా 15 శాతం స్థాయికి సుంకాలను తీసుకెళ్తాం' అని ట్రంప్ పేర్కొన్నారు. రానున్న కొద్ది నెలల్లోనే మరిన్ని సుంకాలను విధిస్తామని ప్రకటించారు.
సుప్రీం తీర్పు తర్వాతా ఏమీ మారలేదని, భారతే తమకు సుంకాలను చెల్లిస్తుందని, తాము ఎటువంటి సుంకాలను ఆ దేశానికి చెల్లించబోమని ట్రంప్ స్పష్టం చేశారు. తొలుత 10 శాతం సుంకాలపై శ్వేత సౌధం విడుదల చేసిన ఫ్యాక్ట్‌షీట్‌లో.. అమెరికా ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలిచే, భవిష్యత్తులో మరింత పకడ్బందీగా సుంకాలు విధించే అవకాశమున్న కొన్ని వస్తువులకు ఈ తాత్కాలిక సుంకాలు వర్తించబోవని పేర్కొంది.

**సుంకాలు వర్తించనివి..**

కరెన్సీ, బులియన్, ఇంధనం, ఇంధన ఉత్పత్తుల్లో ఉపయోగించే కొన్ని ప్రత్యేక కీలక ఖనిజాలు, లోహాలు.
పెరిగే, తవ్వితీసే అవకాశం లేని సహజ వనరులు, ఎరువులు.బీఫ్, టమాటా, నారింజ వంటి కొన్ని వ్యవసాయ ఉత్పత్తులు.ఔషధాలు, వాటిలో వాడే దినుసులు.
కొన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు.
వ్యక్తిగత వాహనాలు, తేలికపాటి ట్రక్కులు, మధ్య, భారీ శ్రేణి వాహనాలు, బస్సులు, వ్యక్తిగత వాహనాల విడి భాగాలు, కొన్ని విమాన విడిభాగాలు.

**'మోదీ తెలివైనవారు'**

సుంకాలను విధిస్తానని హెచ్చరించి భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని ఆపానని మరోసారి ట్రంప్ పేర్కొన్నారు. ప్రధాని మోదీతో తనకు గొప్ప సంబంధాలున్నాయని తెలిపారు. 'ఏమీ మారదు. భారత్ సుంకాలను చెల్లిస్తుంది. మేం చెల్లించం. భారత్ చేసుకున్న ఒప్పందమే అలాంటిది. ప్రధాని మోదీ గొప్ప జెంటిల్‌మన్. అమెరికా విషయంలో నేను వ్యతిరేకించే వారి కంటే ఆయన తెలివైనవారు. ఆయన మమ్మల్ని చీల్చి చెండాడుతున్నారు. దీంతో మేం ఒప్పందం చేసుకున్నాం. ఇది పారదర్శక ఒప్పందం. కానీ వారే సుంకాలు చెల్లించేలా ఒప్పందాన్ని కాస్త తిప్పాం. భారత్‌తో నా సంబంధాలు అద్భుతంగా ఉన్నాయి. మా విజ్ఞప్తితో రష్యా నుంచి చమురును ఆ దేశం నిలిపేస్తోంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

# వంశీ వినయ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ




**తల్లాడ, ఫిబ్రవరి 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో కాకతీయ హై స్కూల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు వరికొల్లి వంశీ వినయ ఆధ్వర్యంలో త్వరలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు... ఈ సందర్భంగా వరికొల్లి వంశీ వినయ్ మాట్లాడుతూ కాకతీయ పాఠశాలలో పదోవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం చాలా ఆనందదాయకంగా ఉందని, ఈ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ మార్కుల సాధించి తమ బంగారు భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకోవాలని, మనం చదువుకున్న పాఠశాలకు,మన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు...ఈ కార్యక్రమంలో వరికొల్లి వంశీ వినయ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తన స్నేహితుడు తేజ సహకారంతో చేసి గ్రామ పెద్దలు, పాల్గొన్నారు

# కామారెడ్డి లో హైటెన్షన్

- మొదటి పేజీ తరువాయి

గ్రౌండ్ వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యే వెంకట్ రమణారెడ్డిని పోలీసులు క్యాంప్ ఆఫీస్ లోనే హౌస్ అరెస్టు చేశారు. ఆయన క్యాంప్ ఆఫీసు వద్ద భారీగా పోలీసులు మోహరించారు. కాంగ్రెస్ నాయకుడు మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వైపు దూసుకు వచ్చారు. క్యాంప్ ఆఫీసు లోకి వెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. దీంతో అక్కడే ఉన్న బీజేపీ కార్యకర్తలు ఆయన కారుపై దాడి చేసి అద్దాలు పగులగొట్టారు. కారుకు నిప్పంటించారు. కాంగ్రెస్ నాయకుడు మహేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు.

ఎమ్మెల్యే హౌస్ అరెస్ట్

తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జరిగిన తోపులా టలో పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. దీంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇరు పార్టీల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలతో పోలీసులు అప్రమత్తమయ్యారు

**నువ్వు బీరో షబ్బీరో తేలుకుందాం రా!**

షబ్బీర్ అలీ ఆరోపణలపై వెంకటరమణారెడ్డి కూడా అదే స్థాయిలో స్పందించారు. ఈద్గా వద్ద కూర్చుందామా? ఎక్కడైనా కూర్చుందాం రా చర్చకు రా? నేను నా కుటుంబాన్ని తీసుకుని వస్తా... షబ్బీర్ కు దమ్ము ధైర్యం ఉంటే ఆయన కుటుంబాన్ని తీసుకొని రావాలె. ఎమ్మెల్సీగా నేను నా నామినేషన్ విత్ డ్రా చేసుకుంటే ఎవడు డబ్బులు ఇచ్చాడో తేల్చుదాం. నేను ఎప్పుడు ఇలా మాట్లాడలే.. నా మంచితనాన్ని అమాయత్వం, నా చేతగానితనంగా భావిస్తున్నారు. రేపటి నుంచి అన్యాయంగా ఎవరు మాట్లాడినా వాళ్ల వీపులు పగలగొట్టండి. ఇక్కడి నుంచి ఏ పోలీస్ స్టేషన్ కైనా నేనే వస్తా. చూస్కో పబ్బీర్.. నువ్వు బీరో... షబ్బీరోనీ సంగతి చూడకపోతే నా పేరు వెంకటరమణారెడ్డి కాదు. నేను రెడ్డినో బుడ్డినే చూపిస్తా' అంటూ చర్చకు సవాలు విసిరారు

# చిన్నారి దగ్గుల మహితా రెడ్డిని ఆశీర్వదించిన నాయకులు..



**తల్లాడ ఫిబ్రవరి 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** తల్లాడ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి మనవరాలు ఉమేష్ రెడ్డి, సింధూ రెడ్డి కుమార్తె మహితా రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుక హైదరాబాదులోని శిల్పా బృందావన్ క్లబ్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, సత్తుపల్లి బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి గోపాల్ రెడ్డి, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తల్లాడ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, నాయకులు వేమిరెడ్డి నాగిరెడ్డి, జీడిమల్ల కిషోర్ రెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు దగ్గుల పుల్లారెడ్డి, అప్పిరెడ్డి, సుబ్బిరామిరెడ్డి పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని సీఎం ఖూనీ చేస్తుంటే డీజీపీ మౌనమేల?

- మొదటి పేజీ తరువాయి

పరామర్శించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. 'సీఎం రేవంత్‌రెడ్డి పట్టపగలే రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తుంటే డీజీపీ ఎందుకు మౌనంగా చూస్తున్నారు? రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే రాహుల్‌గాంధీకి ఇవన్నీ కనిపించడం లేదా? మెదక్ మున్సిపాలిటీలో భారాస అధిక వార్డులు గెలుచుకున్నా.. అధికార బలంతో కాంగ్రెస్ ఛైర్మన్ పీఠం దక్కించుకుంది. అక్కడి పోలింగ్ బూత్‌లో భారాస ఏజెంటు అఖిల్‌ను అధికారుల ముందే చంపేస్తానంటూ బెదిరించిన స్థానిక ఎమ్మెల్యేపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాత్రిపూట దౌర్జన్యంగా ఒక ముస్లిం సోదరి ఇంటికెళ్లి బెదిరించినా ఎమ్మెల్యే గన్‌మెన్‌పైనా కేసులు నమోదు చేయలేదు. మా పార్టీకి చెందిన ఆరుగురు ఎస్సీలపై ఎట్రాసిటీ కేసు నమోదు చేయడం దురుద్దేశపూరిత చర్య. కనీసం వైద్య నివేదిక లేకుండానే వారిపై 307 సెక్షన్ కింద కేసులు నమోదు చేశారు. పోలీసుల తీరుపై తాము సుప్రీంకోర్టుకు వెళతాం. ప్రతిఒక్కటి డైరీలో నోట్ చేస్తున్నాం.. ఎవరినీ వదిలిపెట్టబోం. ఇన్ని దౌర్జన్యాలు చేసినా పురపాలక ఎన్నికల్లో 800 వార్డులను, నేరుగా 20 ఛైర్మన్ పీఠాలను భారాస సాధించింది. ఎన్నికల కోడ్ పేరిట నిలిపిన రైతుబంధును వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, భారాస నేతలు ఉన్నారు.

అమెరికాతో ఒప్పందంతో మన రైతులకు నష్టం: హరీశ్

రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్రాలను భారీఎత్తున పంపిణీ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. అమెరికాతో భారత ప్రభుత్వ ఒప్పందంతో సోయా, మక్కలు, పత్తి లాంటివి ఎలాంటి పన్ను లేకుండా దిగుమతి కానున్నాయని, దీనివల్ల ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ తదితర జిల్లాల రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. రైతుబడి సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శనను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం యాప్‌లు పెట్టేటప్పుడు సాధ్యాసాధ్యాలను ఆలోచించాలి. కొత్తగా భూములు కొన్న వారికి పాస్‌బుక్కులు రాక 8 నెలలైంది. రైతుబంధు నిధులు రావడం లేదు' అని విమర్శించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి తదితరులు సైతం ప్రదర్శనను సందర్శించారు.

# పరీక్షలపట్ల విద్యార్థులు భయాందోళన చెందోద్దు

**యూనివర్సల్ విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఫేర్వెల్ పార్టీ**

**ముఖ్యఅతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు**



**తల్లాడ ఫిబ్రవరి 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** పదో తరగతి పరీక్షల పట్ల విద్యార్థులు భయాందోళన చెందొద్దని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. శనివారం స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని అతను మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సబ్జెక్టుని అర్థం చేసుకొని చదవాలని అన్నారు. గైడులను, మెటీరియల్ను ఆధారపడకుండా టెస్ట్ బుక్ చదివి ప్రశ్నలకు సొంతంగా సమాధానం రాసేలా తయారై ఉండాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ మంచి భవిష్యత్తు కల కంటూనే ఉంటారని, ప్రయత్నించకుండా ఎవరు కూడా ఆ లక్ష్యం చేరలేదని ఆయన అన్నారు.కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి తన లక్ష్యాన్ని ముందు పెట్టుకొని కఠిన అధ్యానంతో కష్టపడి చదివితే విజయం సాధిస్తారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులు కష్టపడి చదివిపిస్తున్నారనే విషయాన్ని మర్చిపోకుండా వారి యొక్క కష్టానికి ప్రతిఫలంగా, కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించి వారికి తోడుగా ఉండాలని ఆయన సూచించారు.

**విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్**

స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు అధిక మార్క్స్ తో ర్యాంకు సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం లాగే ఫీజు రియంబర్స్మెంట్ రిజల్ట్ ను శనివారం విడుదల చేశారు. పాఠశాల కరస్పాండెంట్ తల్లితండ్రుల జ్ఞాపకార్థం ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు అధిక మార్కు సాధించిన విద్యార్థులకు 50 శాతం ఫీజులో రాయితీ ఇస్తున్నారు. అలాగే డైరెక్టర్ మేరీ సోఫియా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు తరగతుల్లో మొదటి ర్యాంకు సాధిస్తున్న విద్యార్థులకు ఫీజు లో రాయితీ మేనేజ్మెంట్ కల్పి స్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల లో చదువుతున్న మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మోమండోలు ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో ఫీజు రియంబర్స్మెంట్ పొందిన విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం చిల్డ్రన్స్ డే సందర్భంగా కట్టిన ఫీజులో 50% తిరిగి ఇస్తున్నట్లు మేనేజ్మెంట్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టికే ప్రసన్నన్, డైరెక్టర్ మరీ సోఫియా, యాకూబ్, మోహన్, రవి, రాము, రమేష్, మనీషా, అరుణ, సమత, జాన్సీ, రమ్య, లావణ్య, జర్నలిస్ట్ కృష్ణర్జున్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అంజనాపురం గ్రామంలో నూతన ఇందిరమ్మ గృహప్రవేశాన్ని ప్రారంభించిన..

## సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**ఖమ్మం/ తల్లాడ/ ఫిబ్రవరి/21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో నూతన నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయ దయానంద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ టి. కర్ణాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ రాజు, ఎంపీఓ ఏనుగు సురేష్ బాబు, హౌసింగ్ ఏఈ, అంజనాపురం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,
తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి,జక్కంపూడి కిషోర్, గణేష్ ల రవి, రాయల రాము,మాజీ సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్, సర్పంచులు నల్లగొర్ల రాధా కృష్ణయ్య, కటిక కిరణ్ కుమార్, భూక్యా కాళోజీ, దేవరపల్లి శ్రీనివాసరావు, మస్కట్ల బాబు, తాళ్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వడియారం ప్రభుత్వ పాఠశాలలో, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



ఫిబ్రవరి 21 (సీ కే న్యూస్) చేగుంట / చేగుంట మండలంలోని వడియారం ప్రాథమిక పాఠశాలలో, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం" జరుపుకున్నారు. మాతృభాషలో చదువుకున్నప్పుడే విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవడం సులువు అవుతుందని, మాతృభాష పట్ల ప్రతి ఒక్కరు మమకారం పెంచుకోవాలని పాఠశాల హెచ్ఎం సిద్ధిరాములు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాష దినోత్సవ వేడుకల్లో... ప్రముఖ కవి రచయిత డాక్టర్ కందుల సుధాకర్ కు ఘన సత్కారం







సికే న్యూస్ ప్రతినిధి:ఎన్టీఆర్ జిల్లా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన "మాతృభాష వేడుకల్లో " ఖమ్మం జిల్లా నుండి ప్రముఖ కవి రచయిత నటుడు డాక్టర్ కందుల సుధాకర్ పాల్గొని" తస్మాత్ తెలుగోడా!అనే కవిత ఆలపించారు దీనికి గాను తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్ డి విల్సన్ మరియు ప్రపంచ కవుల వేదిక సంస్థ నిర్వాక అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ చేతులమీదుగా ప్రశంసపత్రం మరియు మూమెంటో అందుకున్నారు

కవి డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ మాతృభాష దినోత్సవం పురస్కరించుకొని తెలుగు భాష పుట్టుక గొప్పదనం వివరించారు ఆయన ఖమ్మం జిల్లా ప్రజలకు మాతృభాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ముత్తవరపు వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## ఈనెల 23న వలిగొండలో జరిగే క్షీరాభిషేక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.జోగు అంజన్న.

- ఉద్యమకారులు అందరూ పాల్గొనాలి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 28. ఈనెల 23న వలిగొండ పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశం మేరకు జరిగే క్షీరాభిషేక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ పట్టణ కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాత్రికేయుల సమావేశంలో ప్రకటించడం పట్ల వారికి కృతజ్ఞతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసేందుకు మండల నలుమూలల నుండి ఉద్యమకారులంతా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు చిలుగూరి సత్తిరెడ్డి,జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, బొడిగె సుదర్శన్, కళాకారుల విభాగం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎదురుగట్ల యాదగిరి, కొండూరు సత్తయ్య, కన్నెకంటి శ్రీనివాసచారి, ఎదురుగట్ల లక్ష్మయ్య, ఎదురుగట్ల సందయ్య, ఎడవల్లి కిరణ్, దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రత ప్రమాణాలు పాటించని బృందావన్ రసాయన కంపెనీపై చర్య తీసుకోవాలి.

పర్యావరణాన్ని ప్రభుత్వం రక్షించాలి.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 21. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడివెంకట్ రెడ్డి డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లాలో నెలకొల్పబడినటువంటి కంపెనీలలో భద్రత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యం చేస్తూ కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, బృందావన్ రసాయన కంపెనీలపై కంపెనీ కంట్రోల్ బోర్డు తక్షణమే ఇన్స్పెక్షన్ చేసిచర్యలు తీసుకోవాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడివెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బోల్లేపల్లి కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, లు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూప్రమాద ఘటనలో చౌటుప్పల్ మండలం బృందావన్ కంపెనీ పేలుళ్లలో ఎవరు చనిపోలేదని యాజమాన్యం చెప్తున్నదని కానీ ఘటన స్థలంలో పెద్ద పెద్ద శిధిలాలు ఇండ్లకు కంపెనీకి పగుళ్లు ఉన్నాయని, డ్యూటీలో ఉన్న కార్మికులు ప్రమాదానికి గురైన కార్మికుల సమాచారాన్ని బహిర్గత పర్చాలని డిమాండ్ చేశారు. కొంత మందికి గాయాలు అయినట్టు తెలుస్తున్నదని వారి వివరాలను సైతం బహిర్గత పర్చాలని డిమాండ్ చేశారు.

సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటన మరవక ముందే రాష్ట్రంలో ఈ లాంటి ఘటనలు పునరావృతం జరుగుతున్న ప్రభుత్వం ,అధికారులు పరిశ్రమలో తనికులు నిర్వహించడం లేదని విమర్శించారు.

ఘటన జరిగక ముందే కార్మిక శాఖ అధికారులు , ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనికులు నిర్వహించి ఉంటే ఇలాంటి ఘటనలు జరిగేవి కావని అధికారుల అలసత్వం వహిస్తున్నారని ,ప్రమాదం బాధ్యత మర్చిందని విమర్శించారు.

ప్రమాద ఘటన నుండి కోలుకొని పరిశ్రమ నడిచే వరకు పరిశ్రమలో పనిచేస్తున్న 200 మంది కార్మికులకు వేతనం యాజమాన్యమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పరిశ్రమ చుట్టుపక్కల గ్రామాలైన అంతమమ్మ గూడెం ,ధర్మోజీగూడెం గ్రామాలలో ప్రమాద శబ్దానికి ప్రజలు బయటికి పరుగులు తీశారని ,ఇళ్ళలో పగుళ్లు వచ్చాయని వీటన్నిటికి బాధ్యత యాజమాన్యం వహించాలని డిమాండ్ చేశారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని బృందావన్ రసాయన పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చౌటుప్పల్ ప్రాంతంలో 20 వేలకు పైగా వలస కార్మికులు ఉన్నారని ప్రభుత్వం సర్వే చేసి కార్మికులకు భరోసా ఇవ్వాలని ,పరిశ్రమలలో పనిచేసే కార్మికుల సమాచారం బహిర్గత పర్చాలని డిమాండ్ చేశారు.

## రైతులకు రైతు భరోసా వెంటనే జమ చేయాలి: సిపిఎం డిమాండ్....



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని :రైతులకు వెంటనే రైతు భరోసా నిధులు జమ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు డిమాండ్ చేశారు. చింతకాని రాయల వీరయ్య భవనంలో తోటకూరి వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం హామీ ఇచ్చిన రైతు భరోసా నాలుగు విడతల్లో ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు ఒక విడత మాత్రమే జమైందని, ఖరీఫ్ ముగిసి రబీ సీజన్ కూడా పూర్తవుతున్నా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని విమర్శించారు. రైతులకు ఏడాదికి రూ.15,000 రైతు భరోసా వెంటనే బ్యాంకుల్లో జమ చేయాలని, కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని కోరారు. వృద్ధులు, వికలాంగులు, విధవలకు పెన్షన్లు పెంచి, అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని, రెండో విడతలో అయినా అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు. భూమిలేని పేదలకు ఇందిరా ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12,000 ఇవ్వాలన్న హామీ అమలు చేయాలని కోరారు.

అలాగే నియోజకవర్గ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, బ్రిడ్జిలు మాత్రమే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధి, ఉద్యోగాలు, ఇళ్ల స్థలాలు, పరిశ్రమలు, మెరుగైన వైద్య సేవలు, ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ అంశాలను నియోజకవర్గ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి రాచబండి రాము, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు, సిఐటియు మండల కన్వీనర్ గడ్డం రమణారావు, మండల కమిటీ సభ్యులు యజ్ఞ నారాయణ, తోటకూరి వెంకట నరసయ్య, నన్నక కృష్ణమూర్తి, కాటబత్తి వీరబాబు, ఆలస్యం రవి, మద్దినేని బసవయ్య, జల్లి పుల్లయ్య, దేశబోయిన ఉపేందర్, గడ్డం కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ రద్దు చెయ్యాలి.

- రైతుల ఇబ్బందులను ప్రభుత్వము అర్థం చేసుకోవాలి.
- గతంలో ఉన్న విధంగానే యూరియాను సరఫరా చేయాలి.
- ఆన్లైన్ ద్వారా కాక ఆఫ్లైన్లోనే యూరియా ఆదే విధంగా చర్య తీసుకోవాలి.
- లింగరాజు పల్లి మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 21. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ యూరియా యాప్ రద్దుచేసి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు లేదా రైతు మిత్ర సంఘాల ద్వారా యూరియా నేరుగా రైతులకు అందే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని. మాజీ సర్పంచి బొడ్డుపల్లి ఉమా కృష్ణ మీడియా ద్వారా మాట్లాడినారు.

ఈ యాప్ వల్ల రైతులు చాలా అవస్థలు పడుతున్నారని వరి నాట్లు వేసి రెండు నెలలు గడిచిన యూరియా దొరకడంలో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు ఇంటర్నెట్ సమస్య ఆధార్ నెంబరుకు ఫోన్ నెంబరు లింకు సమస్య పాస్బుక్ నెంబర్లకు ఆ యాప్ డౌన్లోడ్ చేసే అందులో ఎంట్రీ చేయడం రైతులకు ఇబ్బంది కలిగించే అంశంగా రైతులకు యూరియా అందించే విషయంలో ఆన్లైన్ బ్యాండ్ చేసి ఆఫ్లైన్లోనే అందించాలని మీడియా ద్వారా డిమాండ్ చేసినారు..

## ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. తిర్లాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలోఈరోజు పేరెంట్స్ మీటింగ్ జరిగినది ఈ కార్యక్రం ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పాల్గొన్నారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. బోధనా నాణ్యత, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం మరియు రికార్డులను పరిశీలించారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను, విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి, విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తెలియజేశారు

హెచ్ఎం స్వాతి మేడం మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ దీటుగా బోధన ఉంటుంది మరియుబడిఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని గ్రామ ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు చాపలమడుగు మధు రెడ్డి బోయిన హనుమంతరావు నరాల ఉషారాణి చాపలమడుగు నాగమ్మ చాపలమడుగు సైదులు మేనక గాంధీ బెల్లంకొండ పార్వతి మరీదు జయమ్మ మరియు పాఠశాల తల్లిదండ్రులు పాల్గొన్నారు


## స్వేరో కమిటీ ఆధ్వర్యంలో స్వేరో వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై వీరేందర్ ..



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. మధిర నియోజకవర్గం స్వేరో అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ మరియు మధిర నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో చింతకాని ఎస్సై వీరేందర్ చేతుల మీదగా స్వేరో వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. స్వేరో ఆశయాలను ప్రతి ఇంటికి ప్రతి గడపకు చేరవేయాలని స్వేరో సభ్యులకు నాయకులకు దిశానిర్దేశం చేశారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల సాధికారత విద్యా అభివృద్ధి సామాజిక న్యాయం కోసం స్వేరో ఉద్యమం నిరంతరం కృషి చేయాలని ఆదర్శవంతమైన ఏం కావాలి సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని చింతకాని ఎస్సై వీరేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర స్వేరో అధ్యక్షులు శాంపొంగు శ్యాము సుందర్, తిర్లాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, దర్శి బాలకృష్ణ, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో పుస్తకాల వితరణ...

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21, ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(రా+ఖీ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఉమెన్స్ గిల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు శనివారం కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తకాలను అందజేశారు. వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే , ఇతర విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను అందజేయడం జరిగింది. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, సభ్యుడు చిరపంగి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయం లో లైబ్రేరియన్ జి.మణి మృదుల కు అందజేశారు ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథపాలకురాలు కృతజ్ఞతలు తెలిపారు



# గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసే దిశగా సమగ్ర ప్రణాళికతో కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాత క్యాంపస్ నందు నిర్వహించిన రెండవ విడత నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులకు దిశానిర్దేశం చేశారు.

జిల్లాలోని అశ్వరావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లందు, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన మొత్తం 233 మంది నూతన సర్పంచులకు 17-02-2026 నుండి 21-02-2026 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినట్లు కలెక్టర్ తెలిపారు

సర్పంచులు పంచాయతీరాజ్ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, గ్రామస్థాయిలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు చట్టబద్ధమైన అధికారాలు మరియు బాధ్యతలను సముచితంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల పరిపాలన విధానం, గ్రామాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన, బడ్జెట్ నిర్వహణ, ఆర్థిక పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడినట్లు తెలిపారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సామాజికాభివృద్ధి, పేదరిక నిర్మూలన తదితర సంక్షేమ కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలంటే సర్పంచులు నాయకత్వ లక్షణాలతో ముందుండాలని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రాథమిక సదుపాయాల కల్పన, శుద్ధి త్రాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్యుత్ సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం కార్యాచరణలో పెట్టి, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులందరూ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న సర్పంచులకు ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలు అందచేశారు .

కార్యక్రమం ముగింపు సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు జిల్లా కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షా

## ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఫిబ్రవరి 22 2026: మండల పరిధిలోని టి.ఎల్.పేట గ్రామపంచాయతీలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఈరోజు గురుకుల ప్రవేశ పరీక్షలకు హాజరవుతున్న నాలుగో తరగతి విద్యార్థులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు మరియు పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ గుగులోతు ప్రవీణ్, ఉప సర్పంచ్ నామ వెంకయ్య, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ట్యూషన్ మాస్టర్ జుజ్జురి కృష్ణమాచారి, ఏన్కూరు ప్రెస్ క్లబ్ సభ్యుల చేతుల మీదుగా పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అవసరమైన పరీక్షా సామగ్రిని అందజేసి వారికి ఉత్సాహాన్ని నింపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని, చిన్న వయస్సులోనే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు. ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ చిన్న సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని గ్రామస్తులు కోరుతూ ప్రెస్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ధీరావత్ సందీప్ నాయక్, ఉపాధ్యక్షులు బాలబత్తుల శివకుమార్, బానోతు గోపికృష్ణ,
నరసింహా, చంద్రశేఖర్, ఠాగూర్, రమేష్, రాము, అశోక్ రెడ్డి తదితరులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏన్కూరు ప్రెస్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పరీక్షలపై ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## ధర్మసాగర్ లో పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్ష ప్రారంభం



సీకే న్యూస్ ఫిబ్రవరి 20 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్

స్థానిక ధర్మసాగర్ మండల కేంద్ర జామియా మస్జిద్ నందు రంజాన్ మాసం ఉపవాస దీక్ష పురస్కరించుకుని మహ్మద్ సలీం కానిస్టేబుల్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మసాగర్ సీఐ శ్రీధర్ రావు ,ఎస్ ఐ లు నర్సింహ ,రవీంద్ర చారి , కానిస్టేబుల్ మున్వర్ హాజరై ఇఫ్తార్ విందు లో పాల్గొని పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జామియా మస్జిద్ కమిటీ తరఫున అతిథులకు శాలువా కప్పి శుక్రియా అదాచేయడం జరిగింది.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ మర్యాద పూర్వకంగా కలసిన

సోషల్ మీడియా అధ్యక్షుడు



పిబ్రవరి 21 (సీ కే న్యూస్) చేగుంట :తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు మర్యాదపూర్వంగా కలిసిన్న దౌల్తాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు సట్ట భాను ప్రసాద్, కరీంనగర్ మాజీ మేయర్ పాల్గొన్నారు,

## రాఘవపురం గ్రామంలో దోమల మందు స్ప్రే...



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం రాఘవపురం పంచాయతీలో దోమల నివారణకు మందు కొట్టించడం జరిగింది, గ్రామంలో ప్రజలందరూ తమ ఇంటి ముందు నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని... అలాగే పాత టైర్లు, కొబ్బరి బోండాలు, పాత వాటర్ బాటిల్ లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోగలరు, పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేయడం జరుగుతుంది, గ్రామ ప్రజలు అందరూ తగు జాగ్రత్తలు తీసుకొని పంచాయతీ వారికి సహకరించవలసిందిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అబ్బూరి మహేష్, పంచాయతీ సిబ్బంది కొల్లి కొండయ్య, నల్గొండ కార్తీక్ పాల్గొన్నారు

## సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



సికే న్యూస్ ప్రతినిధి: 25వ తారీఖు నాడు ఖమ్మం బంజారా భవన్లో అధికారికంగా నిర్వహించబడే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా బంజారా భవన్లో సమావేశం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో బంజారా సంఘ నాయకులు విద్యార్థి సంఘ నాయకులు మహిళా సంఘం నాయకులు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ 25వ తారీకు ఉదయం 10 గంటలకు సేవాలాల్ మహారాజ్ పోగ్బండారో కార్యక్రమం ఉంటుందని తర్వాత భజన కార్యక్రమం బంజారా సాంస్కృతి సాంప్రదాయ నృత్యాలు ఆటపాటలతో అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కార్యక్రమానికి వచ్చినటువంటి ముఖ్య అతిధుల చేత అధికారుల చేత ప్రసంగాలు ఉంటాయని అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని తెలియజేశారు కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు భానోత్ కిషన్ నాయక్ బిక్షపతి రాథోడ్ రాంబాబు నాయక్ శివ లాల్ నాయక్ ఉపాధ్యాయ నాయకులు సేవాలాల్ విద్యార్థి సేవల విద్యార్థి సేన అధ్యక్షుడు పదవి ఉపాధ్యాయ నాయకులు శోభన్ నాయక్ సోమ్లా నాయక్ నాయక్ తారాబాయి సేవాలాల్ విద్యార్థి సేన అధ్యక్షుడు సాయి నాయక్ హరి తరుణ్ కమల్ స్టాలిన్ నాయక్ వినోద్ నాయక్ రమేషు నవీను సాగర్ అడ్వకేట్ జేఏసీ నాయకులు హరినాయక్ తదితరులు పాల్గొన్నారు

## తిర్లాపురం గ్రామంలోఫీడర్ కాలువల పూడికతీతపనిని విజిట్ చేసిన వై.కృష్ణయ్య పంచాయతీ టెక్నికల్ అసిస్టెంట్



గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు ఆధ్వర్యంలో

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలో గ్రామపంచాయతీ నందు జరుగుతున్న ఫీడర్ కాలువల పూడికతీతపనిని పంచాయతీ టెక్నికల్ అసిస్టెంట్ అధికారి వై కృష్ణయ్య మరియు తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు సమక్షంలో ఫీల్డ్ విజిట్ చేసి మస్టర్లు వెరిఫికేషన్ చేయడం జరిగింది. పనికి వచ్చిన ప్రతీ కూలీ కి 307/- రావాలి అంటే ఎంత పని చేయాలి అని కూలీల కి కొలతలు చెప్పి మార్కింగ్ చేయడం జరిగింది. చెప్పినా కొలతలు ప్రకారం ఖచ్చితంగా పని చేయాలని కూలీలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఫీల్డ్ అసిస్టెంట్ మడిపల్లి రామకృష్ణ, ఉపాధి కూలీలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది చాపల మడుగు సైదులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మీడియా మిత్రులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ఖమ్మం ఏసిపిసాంబరాజు, కోమల దంపతుల కుమార్తె స్వప్న ఖమ్మం సప్తపది ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలో విశ్రాంత ఉపాధ్యాయులు అంబటి శాంతయ్య, సీనియర్ పాత్రికేయులు వార్త రిపోర్టర్ గార్లపాటి రమేష్,సీనియర్ పాత్రికేయులు నన్నక అప్పారావు, సీకే న్యూస్ రిపోర్టర్ గుడిది పిచ్చయ్య, మెట్రో ఉదయం రిపోర్టర్ గంటేలతిరుపతా చారి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్‌పై జిల్లాస్థాయి శిక్షణ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21, జిల్లాలో మీసేవ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడమే లక్ష్యంగా ఐడీఓసి కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం జిల్లాలోని నయాబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీపీవోలకు మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ, మీసేవ కేంద్రాల్లో స్వీకరించే దరఖాస్తులను వేగవంతంగా మరియు పారదర్శకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం అత్యంత కీలకమని తెలిపారు. యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేసి తక్షణమే పోర్టల్‌కు అప్‌డేట్ చేయవచ్చని వివరించారు.

క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా అధికారులు దరఖాస్తుదారుల నివాసానికి వెళ్లి సంబంధిత వివరాలను యాప్‌లో నమోదు చేయడం, జియో-ట్యాగ్‌తో కూడిన లైవ్ ఫోటోలను అప్‌లోడ్ చేయడం వల్ల నకిలీ దరఖాస్తులకు అవకాశం లేకుండా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. భౌతిక ఫైళ్ల కదలిక అవసరం లేకుండా పూర్తిగా డిజిటల్ విధానంలోనే పరిశీలన పూర్తయ్యే విధంగా వ్యవస్థ ఉండటంతో, ముఖ్యంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల దరఖాస్తులు త్వరితగతిన ఆమోదం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు . యాప్ ద్వారా సేకరించిన సమాచారం నేరుగా మీసేవ పోర్టల్‌కు అనుసంధానమై డేటా తక్షణమే అప్‌డేట్ అవుతుందని తెలిపారు.

ఈ శిక్షణ తరగతులకు జిల్లాలోని సుమారు 160 మంది జీపీవోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, 40 మంది నయాబ్ తహసీల్దార్లు మరియు 15 మంది ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. యాప్ డౌన్‌లోడ్ విధానం, లాగిన్ ప్రక్రియ, ఫీల్డ్ వెరిఫికేషన్ నమోదు, ఫోటో అప్‌లోడ్, రిపోర్ట్ సమర్పణ తదితర అంశాలపై ప్రదర్శనతో కూడిన సమగ్ర అవగాహన కల్పించారు. అధికారుల సందేహాలకు వివరణాత్మక సమాధానాలు అందించి, యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.

జిల్లాలో మీసేవ సేవలను మరింత పారదర్శకంగా మరియు సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలను వేగవంతంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న పాత్రికేయులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ఖమ్మం కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు, నాగజ్యోతి దంపతుల కుమార్తె లిఖిత వివాహ వేడుక ఖమ్మంలో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో ఖమ్మం ఆర్డీవో జి నరసింహారావు, చింతకాని సీనియర్ పాత్రికేయులు నన్నక అప్పారావు, కాసిబౌయిన రామారావు, అంబటి శాంతయ్య, చావా అరుణకుమార్, చిట్టూరు నరేష్, సురేందర్, గుడిది పిచ్చయ్య, షేక్ సైదా,
మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, ఆళ్ల పానకాలు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున పాల్గొన్నారు.